**ఆర్‌బిఐ/2006-07/222**

యుబిడి. పిసిబి. సర్క్యులర్. నెం. /25/09.39.000/2006-07

అన్ని ప్రాథమిక (పట్టణ) సహకార బ్యాంకుల యొక్క

ముఖ్య కార్య నిర్వహణాధికారులకు,

ఆర్యా/అమ్మా

## చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టె ఏర్పాటు సదుపాయం మరియు చెక్కులను స్వీకరించి నట్లుగా రశీదు పొందే సౌకర్యం-యుసిబిలు

భారతీయ రిజర్వు బ్యాంకు/బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మెన్‌కు చాలా బ్యాంకుల శాఖల వారు, చెక్కులను కౌంటర్లలో స్వీకరించడం లేదని, సదరు చెక్కులను, చెక్కులు స్వీకృతికి నిర్దేశించిన పెట్టెలోనే వేయవలసిందిగా వినియోగదారులను ఒత్తిడి చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి.

2. ఈ విషయంలో వినియోగదారులను వారు సమర్పించే చెక్కులను స్వీకృతికై నిర్దేశించిన పెట్టెలోనే వేయవలసిందిగా ఒత్తిడి చేయరాదని బ్యాంకులకు సూచనలను జారీచేయబడినవి. మరియు ఈ చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టె ఏర్పాటు సౌకర్యం వినియోగదారులకు అందుబాటులో ఉండేటట్లుగాను, సదరు చెక్కులను స్వీకరించినట్లుగా వినియోగదారులకు రశీదు ఇవ్వడానికి నియత కాలిక చెక్కుల స్వీకరణ కౌంటర్లు నిరాకరించకుండాను చూడాలి. ఏ ఒక్క శాఖకూడా, వారివారి శాఖలలో స్వీకరించిన చెక్కులకు సంబంధించిన రశీదు సంబంధిత వినియోగదారులకు జారీ చేయడానికి నిరాకరించరాదు.

3. చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టెలను కొత్తగా ఏర్పాటు చేసిన సందర్భాలలో, వినియోగదారులకు వారికి కల్పించిన చెక్కుల స్వీకృతికై నిర్దేశించిన పెట్టెలో చెక్కులను వదలి వెళ్లే సౌకర్యం ఏర్పాటు లేదా, కౌంటర్లలో వీటిని స్వీకృతికై సమర్పించటం, ఈ రెండు సదుపాయాల కల్పన గురించిన అవగాహన వారికి కల్పించాలి. ఈ విధంగా సమాచారాన్ని తెలియజేయడం వల్ల, వినియోగదారులు ఈ రెండింటిలో వారికి నచ్చిన పద్ధతిని అనుసరించడానికి వీలు కల్పించినట్లు అవుతుంది. కాబట్టి బ్యాంకులలో చెక్కుల స్వీకృతికై ఏర్పాటు చేసిన పెట్టె పైనే

**‘వినియోగదారులు చెక్కులను స్వీకృతికై కౌంటర్లలో సమర్పించి, సంబంధిత రశీదు పే-ఇన్-స్లిప్పులపై పొందవచ్చును.’**

పై సందేశాన్ని ఇంగ్లీషు, హిందీ మరియు సంబంధిత ప్రాంతీయ భాషలలో లిఖించబడాలి.

4. దయచేసి ఈ సర్క్యులర్ అందినట్లుగా సంబంధిత ప్రాంతీయ కార్యాలయానికి తెలియజేయండి.

మీ విశ్వాస పాత్రుడు

(ఎన్.ఎస్.విశ్వనాథన్)

ఛీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జి